ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -255 పేజీలు - 08 వెల - 04/-

శనివారం 19 జులై 2025






# రెండ్రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్

- సీఎం చంద్రబాబు ప్రకటన
- అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్
- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వెల్లడి
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలని పిలుపు




**అమరావతి,జూలై 18ఆంధ్ర ప్రగతి :** హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం నాడు అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మిగతాది 2లో...

# రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయాలి


- : రాష్ట్రానికి ఏం కావాలో పార్లమెంటు ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి
- : టీడీపీ ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం
- రాష్ట్ర ప్రాజెక్టులపై కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచన
- పార్లమెంటు సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీలకు నిర్దేశం



**అమరావతి,జూలై 18ఆంధ్ర ప్రగతి :**
రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎంపీలకు సూచించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారా లోకేశ్, ఎంపీలు హాజరయ్యారు. మిగతాది 2లో...

# ఉప్పాడ తీరప్రాంత కోతకు పరిష్కారం

- కేంద్రం సానుకూలంగా ఉందని పవన్ ఆశాభావం
- రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు
- ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్


2లో

# రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే



- మరో పదేళ్లు మాదే అధికారం
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

**కొల్హాపూర్,జూలై 18ఆంధ్ర ప్రగతి :**పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు.మిగతా2లో...మిగతాది 2లో...



2లో

# ఇండియా కూటమికి ఆప్ గుడ్ బై

విపక్ష ఇండియా కూటమిలో కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ..

# మమత సర్కార్‌లో ఆడకూతుళ్లపై అకృత్యాలు..

-నిప్పులు చెరిగిన మోదీ



దుర్గాపూర్:**జూలై 18ఆంధ్ర ప్రగతి :**
పశ్చిమబెంగాల్‌లో మహిళలపై జరుగుతున్న అకృత్యాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికార టీఎంసీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మా, మాటి, మనుష్' అంటూ ఒక పార్టీ మాట్లాడుతుంటుందని, కానీ మహిళలపై జరుగుతున్న అకృత్యాలు ఆవేదన, ఆక్రోశం కలిగిస్తున్నాయని అన్నారు. దుర్గాపూర్‌లో శుక్రవారంనాడు జరిగిన ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, మహిళా వైద్యురాలి హత్యాచారంతో ప్రమేయమున్న నిందితులను టీఎంసీ నేతలు రక్షణ కల్పిస్తున్నారని ఆ ర్జీ కర్

# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

- రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ, జూలై 18ఆంధ్ర ప్రగతి : :**గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొ న్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసం దర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. మిగతాది 2లో...



# మిథున్‌రెడ్డికి సుప్రీం ఝులక్

- హైకోర్టు తీర్పులో జోక్యానికి నిరాకరణ
- లొంగిపోవడానికి వారం గడువిచ్చేందుకూ కోర్టు విముఖత
- ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- మద్యం కేసులో మిథున్‌రెడ్డిది కీలక పాత్ర




2లో

# రెండ్రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్

రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని, ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలుపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు.

గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ..."గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్?పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్? పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్?తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**గ్రీన్ హైడ్రోజన్... గేమ్ ఛేంజర్**

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు.

ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు.

**గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు**

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్సఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం- ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది.

అలాగే కేవస్ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు, సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

# రాష్ట్రాభివృద్ధికి నిధుల సాధనకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... "పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి. రైతులకు మద్ధతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్ లో లేవనెత్తాలి. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మోదీ చేసిన మంచి పనులను సభలో ప్రస్తావించాలి**

"పార్లమెంట్‌లో మన ఎంపీల పని తీరు బాగుంది. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85 శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలి స్థానంలో ఉన్నారు.

పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతో పాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలి. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్ల వంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాలి" అని సీఎం సూచించారు.

**రాష్ట్ర సమస్యలపై నిరంతరం సంప్రదింపుల జరపాలి**

"ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి... రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలి. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే 'నరేగా'కు




సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగాం. ఇదే విధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్ వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషి చేయాలి.

అలాగే ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను" అని చంద్రబాబు వివరించారు.

**ప్రజలతో మరింత మమేకమవ్వండి**

"రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారం ఇచ్చారు... పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు. దీన్ని మనం రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించుకోవాలి. ఎంపీలు ప్రజలతో మమేకమై పనిచేయాలి. అనవసర విషయాల్లో ఎంపీలు ఎక్కడా జోక్యం చేసుకోవద్దు. వన్ టైం ఎంపీలుగా ఉండేలా ప్రవర్తించవద్దు. ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల మేరకు మీరు పని చేయాలి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మన రాష్ట్రానికి ప్రధాని మోదీ మూడు సార్లు రాష్ట్రానికి వచ్చారు.

యోగాంధ్ర వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొన్నారు. వీటిని మనం విజయవంతం చేశాం. జాతీయ స్థాయిలో రాష్ట్ర ఇమేజ్ పెరిగింది. దీన్ని మనకు అనుకూలంగా మలుచుకోవాలి. మామిడి రైతులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయం వచ్చేలా చూడాలి. పల్ప్ పరిశ్రమలకు జీఎస్టీ తగ్గించే అంశంపైనా సంప్రదింపులు జరపాలి. ఇటీవల ఏపీలో జరిగిన పరిణామాలను వివరించాలి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలి. సమయానుకూలంగా వ్యవహరించి సభలో క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, జనాభా నిర్వహణ, పీ4 వంటి అంశాలను వివరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇదే సమయంలో నేరపూరిత రాజకీయ అంశాల ప్రస్తావన వచ్చినప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించాలి" అని అన్నారు.

**క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సివస్తోంది**

ఎంపీలతో సమావేశం సందర్భంగా సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను ప్రస్తావించారు. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందనేది జగన్ ప్రవర్తనతో అర్థమవుతోందని చెప్పారు. "జగన్ కారుకింద పడి తన భర్త చనిపోయాడని సింగయ్య భార్య ఫిర్యాదు చేస్తే... ఆ కేసులో నిందితుడిగా ఉన్న జగన్, సింగయ్య కుటుంబాన్ని పరామర్శ పేరుతో తన ఇంటికి పిలిపించుకుని 'లోకేశ్ నాకు కోటి రూపాయలు ఇస్తానని ఆశచూపారు... అందుకే కేసు పెట్టాను' అని బెదిరించి మరీ ఆమెతో చెప్పించారు. వివేకా హత్య సమయంలోనూ ఇదే తరహా డ్రామా ఆడారు. వివేకా చనిపోయారని నేను బాధపడితే నాపైనే ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ కథనాలు రాశారు. సీఎంగా ఉన్న నాపైనే హత్యారోపణలు చేసే ధైర్యం చేశారంటే ఎంత బరితెగించినవాళ్లో అర్థం చేసుకోవాలి. మన దురదృష్టం కొద్దీ అలాంటి వాళ్లతో రాజకీయం చేయాల్సి వస్తోంది. ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ఎంపీలుగా మీరూ అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలి" అని ఎంపీల సమావేశంలో అన్నారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశ అంశాలను కూడా ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

# రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

# ఉప్పాడ తీరప్రాంత కోతకు పరిష్కారం

## కేంద్రం సానుకూలంగా ఉందని పవన్ ఆశాభావం

అమరావతి,**జూలై 18ఆంధ్ర ప్రగతి :**

పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) ద్వారా ఉప్పాడలో తీర రక్షణ నిర్మాణాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనను సుమారు రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు.

"గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది, దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్‌డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

"ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్ కల్యాణ్ తన ట్వీట్ లో ఆశాభావం వ్యక్తం చేశారు.

# మిథున్‌రెడ్డికి సుప్రీం ఝలక్

## హైకోర్టు తీర్పులో జోక్యానికి నిరాకరణ

**న్యూఢిల్లీ, జూలై 18ఆంధ్ర ప్రగతి :** మద్యం కుంభకోణం కేసులో ముఖ్య నిందితుడు,వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి(ఏ-4)కి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది.ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఆయన లొంగిపోవడానికి సమయం ఇచ్చేందుకూ విముఖత చూపింది.ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించడంతో..న్యాయస్థానం తీర్పును ఆయన ఈ నెల 16న సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ జేబీ పార్దీవాలా,జస్టిస్ మహదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహిత్గీ, సిద్ధార్థ్ అగర్వాల్ వాదనలు వినిపించారు.మిథున్‌రెడ్డి బాధ్యత కలిగిన వ్యక్తి అని.. లోక్‌సభ సభ్యుడని సింఘ్వీ తెలిపారు. సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. నిందితుడిని కస్టడీలోకి తీసుకున్నారా అని జస్టిస్ పార్దీవాలా ప్రశ్నించారు. అరెస్టు చేయలేదని, ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశామని సింఘ్వీ బదులిచ్చారు.ఈ కేసులో మిథున్‌రెడ్డిని అరెస్టు చేయడానికి ఎటువంటి బలమైన కారణాలు లేవన్నారు.మరోసారి జస్టిస్ పార్దీవాలా కలుగజేసుకుని.. ముందస్తు బెయిల్ కోసం మీ వద్ద ఇంకేమైనా బలమైన వాదనలు ఉన్నాయా అని అడిగారు.ఈ సమయంలో రోహత్గీ స్పందిస్తూ.. ఈ కేసులో మిథున్‌రెడ్డిది కీలక పాత్రని,ఆయన్ను అదుపులోకి తీసుకుని విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.ఆయన వాదనలను కింది కోర్టులు కూడా పరిగణనలోకి తీసుకోలేదన్నారు.ఈ కేసులో మిథున్‌రెడ్డికి ముందున్న మరో ముగ్గురు కీలక నిందితులకు సైతం ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు న్యాయస్థానాలు నిరాకరించాయని తెలిపారు. ఇరుపక్షాల వాదనల అనంతరం..హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి తమకెలాంటి కారణమూ కనిపించడం లేదని ధర్మాసనం స్పష్టంచేసింది. దరిమిలా పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. పార్లమెంటు సమావేశాలకు ముందు అరెస్టు చేయాలని చూస్తున్నారని, అందుచేత మిథున్‌రెడ్డి లొంగిపోవడానికి వారం రోజులైనా సమయం ఇవ్వాలని సింఘ్వీ విజ్ఞప్తి చేయగా ధర్మాసనం నిరాకరించింది.మద్యం కేసులో కీలక నిందితుడిగా ఉన్న వైసీపీ రాజంపేట ఎంపీ పి.మిథున్‌రెడ్డి(ఏ-4)ని అరెస్టు చేయడానికి అనుమతి ఇవ్వాలని సిట్ అధికారులు దాఖలు చేసిన వారెంటును ఏసీబీ కోర్టు తిప్పిపంపింది. కేసుకు సంబంధించిన మరికొన్ని డాక్యుమెంట్లను దానికి జత చేయాలని న్యాయాధికారి పి.భాస్కరరావు ఆదేశించారు

# ఇండియా కూటమికి ఆప్ గుడ్ బై

## విపక్ష ఇండియా కూటమిలో కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ..

**జూలై 18ఆంధ్ర ప్రగతి :**విపక్ష ఇండియా కూటమిలో కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) భాగం కాదని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ శుక్రవారం స్పష్టం చేశారు. సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఇండియా కూటమి పార్టీల నేతలు శనివారం సాయంత్రం ఆన్‌లైన్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ తరుణంలో సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. "ఇండియా కూటమితో మా పొత్తు 2024 లోక్‌సభ ఎన్నికల కోసమే. ఢిల్లీ, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో సొంతంగానే పోటీ చేశాం. బిహార్‌లోనూ ఒంటరిగానే పోటీ చేయబోతున్నాం. పంజాబ్, గుజరాత్‌లో ఉప ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేశాం. ఇండియా కూటమిలో ఆప్ భాగం కాదు" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీపైనా సంజయ్ సింగ్ విమర్శలు ఎక్కుపెట్టారు. ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించడంలో ఆ పార్టీ పాత్రను ఆయన ప్రశ్నించారు.

# మమత సర్కార్‌లో ఆడకూతుళ్లపై అకృత్యాలు..

(మొదటి పేజి తరువాయి)



హాస్పిటల్ కేసును ప్రస్తావిస్తూ ఆరోపించారు.'ఆ పార్టీ మా, మాటీ, మానుష్ అంటూ మాట్లాడుతుంది. అయితే వాళ్లు పాలిస్తున్న రాష్ట్రంలోని ఆడకూతుళ్లపై జరుగుతున్న ఘటనలు తీవ్ర వేదన కలిగిస్తున్నారు. ఆడకూతుళ్లకు ఆసుపత్రుల్లో కూడా రక్షణ ఉండటం లేదు. మహిళా వైద్యురాలిపై జరిగిన అకృత్యాలు అందరికీ తెలుసు. నిందితులను శిక్షించడానికి బదులు వారికిటీఎంసీ ప్రభుత్వం రక్షణ కల్పిస్తోంది. మరో మహిళపై కూడా కాలేజీలో ఈ తరహా ఘటనే చోటుచేసుకుంది. ఆ ఘటనకు టీఎంసీతో సంబంధాలున్నాయి. టీఎంసీలోని ప్రముఖ నేతలు, మంత్రులు నిందితులపై చర్యలు తీసుకోవడానికి బదులు బాధితులపై విమర్శలకు దిగుతున్నారు' అని మోదీ అన్నారు.

దేశంలో చొరబాటుదారుల మార్గం సుగమం చేస్తున్నారని కూడా మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని మోదీ తప్పుపట్టారు. చొరబాటుదారులకు ఫేక్ డాక్యుమెంట్లు సమకూరుస్తున్నారని, ఇలాంటి వాళ్లతో రాష్ట్ర ఐడెంటికే ముప్పు తలెత్తుతుందని హెచ్చరించారు. బెంగాల్ ప్రతిష్ఠ బీజేపీకి కీలకమని, కానీ టీఎంసీ సొంత ప్రయోజనాల కోసం బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతూ పశ్చిమబెంగాల్ ఉనికికే ముప్పు తెస్తోందని ఆరోపించారు.

**టీఎంసీ గ్రహణం వీడితేనే..**

వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను పరోక్షంగా మోదీ ప్రస్తావిస్తూ, టీఎంసీకి ఉద్వాసన చెబితేనే రాష్ట్రంలోని నిజమైన అభివృద్ధి సాధ్యమని అన్నారు. టీఎంసీ గోడ ఎప్పుడైతే కుప్పకూలుతుందో ఆ రోజు నుంచి బెంగాల్‌లో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని చెప్పారు. అప్పుడే నిజమైన మార్పు వస్తుందని తెలిపారు. పశ్చిమబెంగాల్‌లోని ప్రస్తుత సమస్యలను గుర్తించి.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దేశంలోనే లీడింగ్ ఇండస్ట్రియల్ హబ్‌లలో ఒకటిగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దామని యువతకు ప్రధాని భరోసా ఇచ్చారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 19 జులై 2025

# పేదరికాన్ని రూపుమాపేందుకే పి-4.

**రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో.. చెంచు గిరిజనులకు గృహోపకరణాలు పంపిణీ.**

**పేదరికంపై యుద్ధం చేసి బంగారు కుటుంబాలను ఆదుకోవాలి.**

**మహిళలు కుటుంబ సంపాదనపై దృష్టి పెట్టాలి.**

**చెంచుగూడెంలో ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి బండిఆత్మకూరు, జూలై 18:** ప్రభుత్వం పేదరికాన్ని రూపుమాపేందుకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పి-4, కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం బండిఆత్మకూరు మండలంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా దత్తత తీసుకున్న నెమళ్ళకుంట తండాలో బంగారు కుటుంబాలకు రెడ్ క్రాస్, ఐటిడిఏ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి గృహోపకరణాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి-4, కార్యక్రమాన్ని నంద్యాల జిల్లాలో ఈ కార్యక్రమం వందశాతం విజయవంతం చేసేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలన్నారు. రాబోయే రోజులలో పేదరికపై యుద్ధం చేసి బంగారు కుటుంబాలను పూర్తిస్థాయిలో ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని ధనవంతులందరూ ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళలు అనుకుంటే ఏదైనా సాధించగలరని చెంచుగూడెంలోని ప్రతి మహిళ తమ కుటుంబం చెడు వ్యసనాలకు దూరంగా ఉండేటట్లు చూసి కుటుంబ సంపాదనపై దృష్టి సారించాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు చెంచుగూడెం గ్రామస్తులకు గృహపకరణాలు అందించడంతో వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నెమళ్లకుంట తండాలో దాదాపు 60 కుటుంబాలకు గృహోపకరణాల వస్తువులు, దోమతెరలు, దుప్పట్లు, తార్పలీన్లు పంపిణీ చేయడం జరిగింది. చెంచుగూడెం గ్రామస్తులు ఏమి కావాలో తమకు తెలియజేసినట్లయితే వీలైనంత వరకు అవి ఇచ్చేందుకు ప్రయత్నిస్తానన్నారు. రెడ్ క్రాస్ వారి సహకారంతో వైద్య శిబిరాలు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.





అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి చెంచుగూడెం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని వారి సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభారాణి, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి, తహసిల్దార్, ఎంపీడీవో, శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కే.వెంకట శివప్రసాద్, ఉప సర్పంచ్ లింగారెడ్డి, మెడికల్ ఆఫీసర్ లు, సిడిపిఓ, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలి.

**డిడిసి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 18:** డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా వైద్యాధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా కలెక్టరేట్లోని తమ ఛాంబర్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం కింద వైద్యాధికారులతో డిడిసి(జిల్లా డిసిప్లైనరీ కమిటీ) సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వైద్య అభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఐవిఆర్ ఎస్, మెడికల్ ఆడిట్ కేసులకు సంబంధించి రివ్యూ చేయడం జరిగింది. ఇందులో మొత్తం 12 కేసులకు సంబంధించి ఆసుపత్రుల ద్వారా అమౌంట్ రోగులకు ఇప్పించడం జరిగింది. ఇకనుంచి ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలన్నారు. అలా చేయని యెడల పదింతల వరకు అపరాధ రుసు విధించడం తోపాటు ఆసుపత్రి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఇందులో ముఖ్యంగా కన్సల్టేషన్ చార్జీలు, ఇన్వెస్టిగేషన్ కు, ఎమర్జెన్సీ సేవలు పూర్తి ఉచితంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఓ.లలిత, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వై.రూపేంద్ర నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి.

**ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే ఇతివృత్తంతో స్వచ్ఛ కార్యక్రమాలను అమలు చేయాలి.ఁజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 18:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 19న మూడవ శనివారం జిల్లావ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి.. జిల్లాను ప్లాస్టిక్ రహితం, చెత్త రహితంగా రూపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లా డివిజన్ మండల గ్రామస్థాయిలలో పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈనెల మూడవ శనివారం అంశం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే ఇతివృత్తంతో స్వచ్ఛ కార్యక్రమాలను అమలు చేయడంలో ప్రజలలో అవగాహన పెంచాలి. ఆయా శాఖలు వారికి నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో, మున్సిపాలిటీలు, పంచాయితీలలో ప్లాస్టిక్ కాలుష్యం పై అవగాహన పెంచి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి అన్ని శాఖలు సమన్వయంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలి.

**స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించి.. పర్యాటక ప్రదేశాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 18:** జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. తద్వారా ఈ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని.. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని తన చాంబర్లో.. జిల్లాలో వివిధ పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటికి తీసుకున్న చర్యలు, ఇంకను చేపట్టాల్సిన పనులపై కలెక్టర్ సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. జిల్లాలో ఎక్కడా లేని విధంగా 24 పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. జిల్లాలో చాలెంజ్ బేస్ డేస్టినేషన్ కింద అహోబిలంలో రూ.25 కోట్లతో జరుగు అభివృద్ధి కార్యక్రమాలు అటవీ శాఖతో సమన్వయం చేసుకొని తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకు డిఎఫ్ఓతో పర్యాటక అధికారులు, ఇంజనీర్స్ చర్చించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అప్రూవల్ కి పంపించాలని సూచించారు. బేలుం కేవ్స్ నందు బ్రిడ్జ్ త్వరగా పూర్తి చేయాలని, అక్కడ నీటి వసతికి ఇబ్బంది లేకుండా చూడాలని, అలాగే సిసి కెమెరాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. నంద్యాల్ నందు 2 ఎకరాలు, శ్రీశైలం నందు 50ఎకరాలు, సంగమేశ్వరం నందు 10ఎకరాలు, నొస్సం నందు 5ఎకరాలు, బోయలతడిపత్రి 2 ఎకరాలు, అవుకు బెలుం ల సంబంధిత భూమి ఆలినేషన్ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని పర్యాటక ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచాలని, స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించి పర్యాటక ప్రదేశాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ అనురాగ్ శర్మ, పర్యాటక ఇన్చార్జి అధికారి సత్యనారాయణ, డిపిఆర్ఓ పురుషోత్తం, డిజిపి ఎస్ఈ ప్రతాప్, టూరిజం అధికారులు, ఇంజనీర్లు, ఆర్కియలాజి, ఎండోమెంట్, కేసి కెనాల్, ఎడ్యుకేషన్, హోటల్ అసోసియేషన్, స్పోర్ట్స్, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

**నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 18:** గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జులై 21 వ తేదీ ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ షాది ఖానా నందు ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి , 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి , 11 వార్డు టిడిపి ఇంచార్జ్ అఫ్జల్ , టిడిపి నాయకులు ముహమ్మద్ హుస్సేన్ తో కలిసి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పోస్టర్లను రిలీజ్ చేశారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 11 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 550 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారూ. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.


# మండల సర్వేయర్ జగదీష్ ను సస్పెండ్ చేసి ఏసీబీ తో విచారణ జరిపించాలి.

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై18:** ప్రభుత్వ భూములను నిజమైన రైతుల భూములను భూ బకాసులకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లక్షల రూపాయలు ముడుపులు తీసుకుని అప్పనంగా కట్టబెట్టి కోట్ల రూపాయలు సంపాదనే ధ్యేయంగా కూడబెట్టుకున్న అవినీతి మండల సర్వేయర్ జగదీష్ కు రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నాయకులు అండదండలు అందించడం చాలా దుర్మార్గమని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,పట్టణ కమిటీ సభ్యులు ఎస్.ఏ.చిన్న రహిమాన్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండల సర్వేయర్ గా ఉన్న జగదీష్ గత ప్రభుత్వం నుంచి ఇక్కడే విధులు నిర్వహిస్తూ తన సంపాదనే ధ్యేయంగా కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను లక్షల రూపాయలుగా ముడుపులుగా తీసుకొని అప్పనంగా భూ బకాసురులకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రభుత్వ భూములను కట్టబెట్టి కోట్ల రూపాయలు అవినీతి సొమ్మును కూడబెట్టుకున్న సర్వేయర్ జగదీష్ పై విచారణ పేరుతో జిల్లా ఉన్నత అధికారులు వచ్చి కంటి తుడుపు చర్యగా నిర్వహించి అవినీతి




సర్వేయర్ కు వంతపాడే విధంగా ఉన్నత అధికారులు కూడా సర్వేయర్ ప్రలోభాలు లొంగి దాసోహం అవ్వడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా సర్వేయర్ అవినీతి మరింత పెట్రేగి పోయే విధంగా పూర్వం నుంచి వారసత్వంగా వచ్చేటువంటి రైతుల సొంత పొలాలను,రిజిస్ట్రేషన్ భూములను కూడా డబ్బులు ముట్ట చెప్పిన వారికి ముట్టజెప్పినంతగా పేద రైతుల భూములను తమ సొంత జాగిరిగా రెవెన్యూ రికార్డులను తారుమారు చేసిన అవినీతి సర్వేయర్ జగదీష్ కు రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నాయకులు వంత పాడుతూ ప్రజలకు, రైతులకు ఏ విధమైనటువంటి సందేశం పంపుతున్నారని వారు ప్రశ్నించారు. ఇలాంటి అధికారులను శిక్షించాల్సింది దేవుడేరుగు కానీ ఒక జిల్లా కలెక్టర్ గారే అవినీతి సర్వేయర్ జగదీష్ ను మరో ప్రాంతానికి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసిన ఇక్కడి నుంచి ఫెవికాల్ వీరుడుగా అతుక్కుపోయిన సర్వేయర్ కు రిలీవ్ ఆర్డర్ ఇచ్చి ఇక్కడికి బదిలీపై వచ్చిన మహిళా సర్వేయర్ కు జాయినింగ్ ఆర్డర్ ఇవ్వాల్సిన మండల, డివిజన్ రెవెన్యూ అధికారులు, కొంతమంది అధికార పార్టీ నాయకులు అవినీతి అధికారులను వెనుకేసుకు రావడం ఏమిటని వారు అన్నారు. ఇలాంటి అవినీతి అధికారులు ఇక్కడే ఉంటే అర కోరగా మిగిలిన ప్రభుత్వ భూములను కూటమి నాయకులు కాజేయడానికి ఇలాంటి అవినీతి సర్వేయర్ జగదీష్ అవసరమని భావిస్తున్నారా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అవినీతి సర్వేయర్ ను రిలీవ్ చేసి వారు చేసిన అవినీతిపై ఏసీబీ అధికారులతో సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాగే అవినీతి అధికారులకు అధికార పార్టీ నాయకులు వంత పాడితే ప్రజలలో ఎండా కడతామని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో రాజ్ కుమార్, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై వివరాలు సేకరించిన జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు.






**ఆంధ్ర ప్రగతి వెలుగోడు జులై 18:** నంద్యాల జిల్లా మలేరియా అధికారి సి. చందశేఖర్ రావు, పాములపాడు మండలం, మిట్టకందాల గ్రామమునందు పర్యటించి, సీజనల్ వ్యాధులు మరియు అంటు వ్యాధుల గురించి వైద్య సిబ్బందిని, మరియు పంచాయితీ సిబ్బంది చేత వివరాలు సేకరించడం జగినది. గ్రామంలో "ఫ్రైడే డ్రై డే " కార్యక్రమం లో భాగంగా, ప్రతీ ఇంటి ని పరిశీలించి, దోమల లార్వా లను పరిశీలించడం జరిగింది. మరియు, గుర్తించిన దోమల లార్వా ల నీటి తొట్లను తొలగించడమయినది మరియు, ప్రతీ రోజు ఇంటింటి కి తిరిగి జ్వర సర్వే ను నిర్వహించవలెనని, రక్తపూత నమూనాలు సేకరించాలని, పారిశుధ్య కార్యక్రమాలు, దోమల నివారణ కార్యక్రమాలు చేపట్టాలని వైద్య సిబ్బంది ని మరియు పంచాయతీ సిబ్బంది ని ఆదేశించడం జరిగింది.

# కృష్ణా నది యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 18:** తమ పార్టీకి గతంలో ఎప్పుడూ లేనంత అత్యధిక మెజార్టీ రాయలసీమ సమాజం ఇచ్చిందనీ..గతంలో ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరి చేసి, రాయలసీమను రతనాలసీమగా మార్చి ప్రజల రుణం తీర్చుకుంటానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి స్వాగతిస్తోందనీ, ముఖ్యమంత్రి గారి ఆశయ సాధన దిశగా ఇక్కడి ప్రజల జీవనాన్ని అభివృద్ధి దిశగా నడిపే ప్రయత్నంలో రాయలసీమ ప్రజాప్రతినిధులు కార్యాచరణ రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా దశరథరామిరెడ్డి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు.హంద్రీనీవాకు నీటి విడుదల చేసే సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించిన పలు కీలక అంశాలలో ప్రధానంగా రాయలసీమలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తాం..రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం..యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ బాబు ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ అమలు చేస్తాం..రాయలసీమలో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడానికి అధికారుల, ప్రజాప్రతినిధుల నుండి సూచనలను ఆహ్వానించారనీ..దీనిని రాయలసీమ ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాయలసీమలో 90 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమిలో సుమారుగా 21 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడానికి చట్టపరమైన అనుమతులతో ప్రాజెక్టులు ఉన్నప్పటికీ, వీటి నుండి కేవలం 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీరు లభిస్తోందని తెలిపారు. అంటే రాయలసీమలోని వ్యవసాయ యోగ్యమైన భూమిలో కేవలం 8.8% భూభాగానికి మాత్రమే సాగునీరు లభిస్తుంది. అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన రాయలసీమలో కనీసం 30 శాతం వ్యవసాయ యోగ్యమైన భూమికి నీరు లభిస్తే ఈ ప్రాంతం కొంత



ఊపిరి తీసుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రి గారి ఆశయం ప్రకారం ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా ముందుగా నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా పూర్తిగా నీటి హక్కులను వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా పూర్తి నీటి హక్కును వినియోగించుకుంటే సుమారు రాయలసీమలోని వ్యవసాయ యోగ్యమైన భూమిలో 23 శాతం భాగానికి సాగునీరు వినియోగించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు కృష్ణా జలాల నిర్వహణకు అత్యంత కీలకం.. రాజ్యాంగము, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉంది. ఈ విధానాలను అమలు పరచక విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని దిగువకు తరలించి వెనుకబడిన రాయలసీమ, మహబూబ్ నగర్ జిల్లాలకు తీవ్రమైన సాగునీటి ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి ఇబ్బందులు రూపుమాపడానికి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధంగా పొందిన సాగునీటి హక్కులను పరిరక్షించడానికి కృష్ణానది యాజమాన్య బోర్డును రాష్ట్ర విభజన చట్టం ఏర్పాటు చేసింది. అటువంటి కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కృష్ణా జలాల నిర్వహణకు అత్యంత కీలకమైన కర్నూలు జిల్లాలో ఏర్పాటు జరగాలి. విజయవాడ కేంద్రంగా జరిగిన అఖిల పక్ష సమావేశం కూడా కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేయాలని తీర్మానం చేసిన విషయాన్ని బొజ్జా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేసేలాగా రాయలసీమ ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి గారిని ఒప్పించి, వారు ఆశించిన రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణకు తొలి అడుగు వేయాలని బొజ్జా విజ్ఞప్తి చేసారు.రాయలసీమ సాగునీటి రంగ అభివృద్ధికి ప్రత్యేక ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటుకు కూడా ప్రజాప్రతినిధులు కృషిచేయాలని, ఇందులో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, ప్రాజెక్టుల నిర్వహణకు, చెరువుల అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణతో పెన్నా నది పునరుజ్జీవనకి మరియు ఆయకట్టు స్థిరీకరణకు కమాండ్ ఏరియా డెవలప్మెంట్ లు చేపట్టడానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని బొజ్జా కోరారు.

## జిల్లాలో విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్.

**సైబర్ క్రైమ్ రోడ్డు ప్రమాదాలు మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 18:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీ చేపట్టారు.
అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు.గ్రామ మరియు పట్టణ శివారు ప్రాంతాలలో నేరాలు జరిగే ప్రదేశాలలో, నిర్మానుష్య ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.
సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశాలు.అత్యాశ మరియు మోసపూరిత లింకులపై ఉండాలని, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా స్వీయ నియంత్రణ పాటించాలని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోతే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవలసినని తెలియజేశారు. జిల్లాలోని వివిధ గ్రామాలలో మరియు వార్డులలో పోలీస్ అధికారులు ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితుల గురించి అవగాహన కల్పించడంతోపాటు మహిళలు చిన్నారులపై జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని,శక్తి యాప్ మీ మొబైల్లో నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి సహాయం పొందవచ్చునని శక్తి యాప్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

## ఓజోన్ పొరను రక్షించే భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది.

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 18:** ఓజోన్ పరిరక్షణ – ఓజోన్ పొరను రక్షించే భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న పదార్థాలను నియంత్రించి భూమ్మీద కాలుష్యం కారణంగా దెబ్బతింటున్న ఓజోన్ పొరను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయ్యలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు. వివిధ కాలుష్యాల బారిన పడి ధరణీ మాత విలపిస్తోంది. ప్రతిదేశం ఓజోన్ పరిరక్షణకు, భూమాత పరిరక్షణకు తన వంతు ప్రయత్నాలను చిత్తశుద్ధితో చేయాలి. ఓజోన్ పొర భూమ్మీదికి వచ్చే అన్ని విశ్వ కిరణాలను అడ్డుకుని భూమిని పరిరక్షిస్తోంది. రసాయన కాలుష్యాల ప్రభావ ఫలితంగా ఓజోన్ పొరకు చిల్లు పడినట్లయితే సూర్యుడి నుంచి అతినీల లోహిత కిరణాలు నేరుగా భూమ్మీదకు ప్రసరించి మానవజాతికి, సమస్త జీవజాతులకు ప్రమాదకరంగా మారుతాయని నిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.మానవాళికి, భూమికి రక్షణగా ఓజోన్ పొర ను చెప్పుకుంటాం. భూమి మీద నివశించే జీవకోటిని రక్షించేదిగా ఓజోన్ పొరకు ప్రాధాన్యత ఉన్నది.అయితే రోజు రోజుకు ఓజోన్ పొర దెబ్బతింటుంది.కావున ఓజోన్ పొరను కాపాడుకోవడం ప్రపంచ వ్యాప్తంగా అందరి భాధ్యత అని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ముఖ్యంగా ఓజోన్ పొరను నాశనం చేసె రసాయణాలు నియంత్రించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రంచాలి.ప్లాస్టిక్ ఉత్పత్తులను నియంత్రించాలి.ముఖ్యంగా శాస్త్రవేత్తలు సమాజంలో మేధావులు ప్రభుత్వాలు,అధికారులు, జర్నలిస్టులు, ప్రజాసంఘాలు,సామాజిక కార్యకర్తలు అందరు కలిసి ఓజోన్ పొరకు హానికలిగించే వస్తువులను ,రసాయనాలను వాడకుండా ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహణ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. మన ఆరోగ్యాలను మనమే కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త, డోన్.

## గో సంరక్షణతో సమస్త సంపదలు.

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**


**గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**

**ఆంధ్ర ప్రగతి బాపురం గ్రామం జూలై 18:**
గోసంరక్షణతో ప్రకృతి సంరక్షణ జరుగుతుందని, ప్రకృతి సంరక్షణతో సర్వ జీవరాశి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని, అందుకొరకు గోసంరక్షణ ఒక వ్రతంగా స్వీకరించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కన్నుల శాఖ ఆధ్వర్యంలో హాలహర్వి మండలం, బాపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. గత మూడు రోజులు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై సుంకన్న స్వామి చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, టిడిపి నాయకులు ఎంపీటీసీ సభ్యులు ప్రహ్లాద రెడ్డి, సుధాకర్, గ్రామ పెద్దలు నాగన్న గౌడ్, వీరభద్ర గౌడ్, పురోహితులు బసవరాజు స్వామి, ప్రభుత్వ ఉపాధ్యాయులు పి బసవరాజు, పార్థన్న, నాగరాజుతో పాటు పెద్ద సంఖ్యలో మాతృమూర్తులు పాల్గొన్నారు.




# పేదరికాన్ని రూపుమాపేందుకే పి4





**-రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 18:**
రాష్ట్రంలోని పేదరికాన్ని రూపు మాపడమే లక్ష్యంగా, స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్‌ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం పి4 విధానాన్ని రూపొందించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ షాది ఖానా నందు జరిగిన మార్గదర్శుల అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తుది జాబితాను త్వరలోనే తెలియజేస్తామన్నారు .. స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ – పి 4 (పబ్లిక్, ప్రైవేట్ , పీపుల్స్ , పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను కూడా ఉన్నత స్థానానికి తీసుకుని రావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి రూట్స్, యాప్ ద్వారా వివరాలను సేకరించి దిగ్విజయం చేయాలని మంత్రి ఫరూక్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు , పిఫోర్ సభ్యులు చాబోలు ఇలియాస్, పబ్బతి వేణు , నంద్యాల, గోస్పాడు ఎంపీడీవోలు, నంద్యాల ఎమ్మార్వో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బిల్లులు ఎక్కించాలంటే పర్సంటేజీ ఇవ్వాల్సిందేనా..?

**...అర పర్సెంట్ కాదండోయ్...నాలుగు శాతం పర్సెంట్ ఇచ్చుకోవాలండోయ్.**

**...అధికారులతో మున్సిపల్ కాంట్రాక్టర్ లు వాగ్వివాదం.**

**...గతంలో అరపర్సెంటేజ్ ఇచ్చేవారం...నేడు నాలుగు శాతం ఇవ్వాలంటే కష్టం అంటున్న కాంట్రాక్టర్లు.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 18:**
రాష్ట్ర అభివృద్ధికోసం కోట్లాది రూపాయలతో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లకు అధికారులు అడిగే లంచాలకు బయపడుతున్నారు.పనులుచేసి ఏళ్ళు గడుస్తున్న చేసిన పనుల బిల్లులు ఎక్కించడానికి అధికారులు ఎక్కువ మొత్తంలో లంచాలు అడగడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు.పైపెచ్చు ఖర్చులు పెరిగిపోయాయి,అధికారులకు కూడా ఇవ్వాలంటూ చెప్పుకోవడం విశేషం.కొన్నెలుగా గుట్టుగా సాగిన జిల్లా ఆడిట్ కార్యాలయంలో జరుగుతున్న లంచావతారం బయటపడింది.మున్సిపల్ కాంట్రాక్టర్లు బహిరంగంగా అధికారుల వద్ద అర పర్సెంట్ నుంచి నాలుగు శాతం ఎలా ఇస్తాము అన్న మాటలు కె.ఎస్.కె.న్యూస్ రికార్డింగ్ చేసేసమయంలో జస్ట్ కొద్దిగా లేటు కావడంతో వారు మాట్లాడిన ఆడటం కొద్దిలో మిస్ అయింది.వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలో మున్సిపల్ కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయలు పనులు చేశారు.ఏడాది గడుస్తున్న బిల్లులు ఎక్కించడం అటు మున్సిపల్ అధికారులు,ఇటు జిల్లా అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తూ వచ్చారు.పెట్టిన పెట్టుబడులకు వడ్డీలు కూడా కట్టలేని పరిస్థితి ఒక వైపు,వడ్డీలకు ఇచ్చినవారు వత్తిడి చేయడంతో విసుగెత్తిపోయారూ.మున్సిపల్ కాంట్రాక్టర్లు మూకుమ్మడిగా జిల్లా ఆడిట్ కార్యాలయము కు చేరుకున్నారు.అప్పటికి దాదాపు 80 బిల్లులు అడిట్ కార్యాలయంకు వచ్చాయి.వీటిలో తక్కువ గా ఉన్నవాటీని ఎక్కించి,లక్షా,రెండు లక్షలు ఉన్న వాటిని ఎక్కించకపోవడంతో అసహనం చెంది కార్యాలయంలో సంబంధిత అధికారితో పెద్ద మొత్తంలో ఉన్న బిల్లులు ఎందుకు ఎక్కించలేదని కాసేపు వాగ్వివాదం చేశారు.అటు మున్సిపల్ అధికారులు,ఇటు జిల్లా అధికారులు ఫోన్లో మా తపు లేదు,మా తప్పు లేదు అని ఒకరిపై ఒకరు మాట్లాడుకున్నారు.ఒకరేమో ఆన్లైన్ లో పంపించామని ఒకరు,ఒకరు పంపించిన ఓపెన్ కాలేదని సమాధానాలు ఇచ్చుకోవడం వారివంతైంది.ఈ నేపథ్యంలోనే కొందరు కాంట్రాక్టర్లు గతంలో అర పర్సెంట్ ఇస్తుంటే తీసుకొని పనిచేస్తూ ఇప్పుడు నాలుగు శాతం మీరు అడిగింది ఇవ్వలేదని బిల్లులు ఎక్కించడంలేదని ఆరోపణలు చేయడంతో జిల్లా ఆడిట్ అధికారుల గుట్టుగా నడిచే లంచావతారం బయటపడింది.ఈ విషయం మీడియా కు చెప్పాలని అడిగినా అటు కాంట్రాక్టర్లు,ఇటు అధికారులు మౌనంగా ఉన్నారు.మీడియా అక్కడికి చేరుకోవడంతో కాంట్రాక్టర్లు అక్కడినుంచి వెళ్లిపోయారు.నంద్యాలలో ఏ ప్రభుత్వ కార్యాలయానికి ప్రజలు వెళ్లాలంటేనే లంచాలకు బయపడుతున్నారు.



# నంద్యాల అసెంబ్లీ సీటు పై కన్నేసిన "జన సేన"!

- ➤సెప్టెంబర్ నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్ సుడిగాలి పర్యటనలు.
- ➤రాయలసీమ పై పట్టుబిగించనున్న జనసేన.
- ➤50 నియోజకవర్గాలపై కన్నేసిన జనసేన.
- ➤ఆర్యవైశ్యులు,బలిజ,బ్రాహ్మణ సామాజిక వర్గాలు జన సేన వైపే.
- ➤రాయలసీమ లో మారనున్న రాజకీయ సమీకరణలు.
- ➤ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి దక్కించుకున్న జన సేన మహిళా.
- ➤ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు భవనాసి వాసు( శ్రీనివాసులు) జనసేనలో చేరిక.




**రాయలసీమ రాజకీయాల్లో పెను మార్పులు సంభవించనున్నాయా...రానున్న ఎన్నికల్లో జన సేన ప్రత్యేక దృష్టి పెట్టనుందా...అవుననే తెలుస్తోంది.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాయలసీమపై ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలుస్తోంది.రాయలసీమ లోని కొన్ని ప్రాంతాల్లో ఆర్యవైశ్యులు,బలిజ,బ్రాహ్మణ సామాజిక వర్గాలు అధికంగా ఉన్న విషయం తెలిసిందే.రాయలసీమ జిల్లాల్లో సామాజిక వర్గాలుగా పూర్తి వివరాలు సేకరించినట్టు సమాచారం.ప్రస్తుతం ఉన్న 21 సీట్లతో పాటు మరో 50 నియోజక వర్గాల్లో జన సేన పాగా వేయనున్నట్టు సమాచారం.సెప్టెంబర్ నుంచి పార్టీ బలోపేతం కోసం పార్టీ అధినేత ప్రత్యేకంగా రాయలసీమ పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది.ఇటీవల నంద్యాలకు చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు భవనాసి వాసు జన సేన పార్టీలో చేరడం,ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మెన్ పదవి జన సేన పార్టీకి చెందిన మహిళకు వరించడంతో ఆ రెండు సామాజిక వర్గాల తో పాటు బ్రాహ్మణ సామిజిక వర్గాలు సైతం జన సేన వైపు ఉన్నట్టు సమాచారం**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 18:**
.బలిజ,ఆర్యవైశ్య సామాజిక వర్గాలు అధికంగా ఉన్న నంద్యాల పై జన సేన అధిష్టానం కన్నేసినట్టు తెలుస్తోంది.వచ్చే ఎన్నికల్లో నంద్యాల టికెట్టును జన సేన కు కేటాయించి ,గెలిపించుకోవాలని ఆలోచనలో ఉన్నట్టు సమాచారం.వివరాల్లోకి వెళితే రాజకీయాల్లో కొన్ని సామిజిక వర్గాలకు మాత్రమే ప్రతి సారి సీట్లు కేటాయిస్తున్నారు.రాష్ట్రంలో ఓటర్ల పరంగా మైనార్టీ,బలిజ,ఆర్యవైశ్య సామాజిక వర్గాల తర్వాతే మిగతా సామాజిక వర్గాలు ఉంటాయి.రాష్ట్రంలో ఏ నాయకులు గెలవాలన్న రెండు సామాజిక వర్గ పూర్తిగా మద్దతు ఇస్తేనే ఏ నాయకులైన గెలుపొందుతారు అనేది వాస్తవం.గతంలో కాంగ్రెస్,తెలుగుదేశం పార్టీల మధ్యనే పోటీ నెలకొనేది.బిజెపి పార్టీ ఉన్నా ఆ పార్టీలో సరైన నాయకు లేకపోవడంతో ప్రజలు లైట్ గా తీసుకునేవారు.విభజన జరగడంతో తెలంగాణా,ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్ర విడిపోయాయి.ఈ నేపథ్యంలోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మృతి చెందడం,విభజనకు కాంగ్రెస్ కరణం కావడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని దూరం పెట్టారు.తండ్రి మరణించడంతో ఆయన కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు.2019 లో వైఎస్సార్ పార్టీ 151 సీట్లతో భారీ మెజార్టీతో గెలుపొందింది.ప్రజల్లో ఆ పార్టీపై విశ్వాసం లేకపోవడంతో 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం 174 సీట్లు గెలిచి తిరుగులేని కూటమిగా రికార్డ్ సృష్టించింది.ఆ ఎన్నికల్లో జన సేన 21 సీట్లలో పోటీ చేసి 100 శాతం గెలిచిన పార్టీగా చరిత్ర సృష్టించింది.బిజెపి కొన్ని స్థానాల్లో అభ్యర్థులను గెలిపించుకుంది.పరిల పరంగా వైసిపి పార్టీకి రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలు ఆ పార్టీ వైపు అధికంగా మొగ్గుచూపుతున్నారు,తెలుగుదేశం పార్టీ లో మైనార్టీ,కమ్మ సామాజిక వర్గాలు మొగ్గుచూపుతున్నాయి.తాజాగా జన సేన పార్టీవైపు బలిజ ,ఆర్యవైశ్య,బ్రాహ్మణ సామాజిక వర్గాలు లతో పాటు కొన్ని సామాజిక వర్గాలు పోటీలో నిలబడ్డ అభ్యర్థిని చూసి జన సేన కె మద్దతు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది.వచ్చే ఎన్నికల్లో జన సేన పార్టీ ప్రస్తుతం ఉన్న 21 స్థానాలతో పాటు అదనంగా మరో 50 స్థానాలపై దృష్టిపెట్టినట్టు గుస,గుసలు వినిపిస్తున్నాయి.జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సెప్టెంబర్ నుంచి పార్టీ బలోపేతం కోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సూది గాలి పర్యటనలు చేయనున్నట్టు తెలుస్తోంది.ప్రధానంగా బలిజ,ఆర్యవైశ్య సామాజిక వర్గాలు అధికంగా ఉన్న రాయలసీమ ప్రాంతంపై దృష్టి కేంద్రీకరిస్తున్నట్టు సమాచారం.ఈ నేపథ్యంలో ఆర్థికంగా,మంచి పేరున్న ఆర్యవైశ్య వర్గానికి చెందిన భవనాసి వాసు జన సేన పార్టీలో

జనసేన



చేరడంతో బలం చేకూరింది.భవనాసి వాసు జన సేన పార్టీలో చేరడంతో బలిజ,బ్రాహ్మణ సామాజిక వర్గాలు మద్దతు ఇవ్వనున్నట్టు సమాచారం.రాజకీయంగా ఆర్యవైశ్యుల్లో చెప్పుకోతగ్గ నేతలు అరుదుగా కనిపిస్తారు.పెండేకంటి వెంకట సుబ్బయ్య,కొణిజేటి రోశయ్య,టి. జి.వెంకటేష్,సోమిశెట్టి వెంకటేశ్వర,టి.జి. భరత్ పేర్లు మాత్రమే రాజకీయంగా అందరికీ తెలిసిన వారు.ఆర్యవైశ్యులు అధికంగా వ్యాపారస్తులు అధికంగా ఉంటారు,రాజకీయంగా ఎదగాలని కొందరికి కోరిక ఉన్నా నేతలు అణగదొక్కుతున్నారు.మరి కొందరిని బయటపెట్టేందుకు దాడులు,కేసులు నమోదు చేస్తున్నారు.మరో వైపు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి రాజకీయాల్లో ఏ పార్టీ బలిజ సామాజిక వర్గానికి చెందిన వారిని వాడుకుంటారు తప్ప గుర్తింపు పదవులు అప్పుడిస్తాం,ఇప్పుడిస్తామని మాయమాటలు చెప్పి నేతలు పదవులు పొందుతున్నారు.ప్రతిసారి జరిగే ఎన్నికల్లో మంచిపదవులు వస్తాయని ఆశించినవారికి పదవులు రాక డబ్బులు పోగొట్టుకొని నిరాశకు లోనయ్యారు.జన సేన పార్టీ స్థాపించడంతో బలిజ సామాజిక వర్గాల్లో ఆశలు చిగురించాయి.రాబోయే ఎన్నికల్లో ఏ నియోజక వర్గాల్లో బలిజ,ఆర్యవైశ్య,బ్రాహ్మణ సామాజిక వర్గాల్లో వారికి సీట్లు కేటాయిస్తే సైనికుల్లా అభ్యర్రి విజయానికి కృషి చేయాలని కంకణం కట్టు కున్నట్టు తెలుస్తోంది.ప్రధానంగా నంద్యాలలో బలిజ , ఆర్యవైశ్య,బ్రాహ్మణ సామాజిక వర్గాలు ఏకమైతే అభ్యర్థి విజయం తధ్యమని చెప్పవచ్చు.మరో వైపు నంద్యాలలో వచ్చే ఎన్నికల్లో అర్బన్,రూరల్ నియోజక వర్గాలు ఉంటాయని తెలుస్తోంది.నంద్యాల అర్బన్ జన సేన కు కేటాయించే ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోంది.రూరల్ లో తెలుగుదేశం పోటీ చేసేవిధంగా ఒప్పందం చేసే అవకాశం మెండుగా కనిపిస్తుంది.వచ్చే ఎన్నికల్లో ఎన్ని వింతలు,విశేషాలు తెలుస్తాయి.ఎన్నికల ముందు ప్రస్తుతం ఉన్న నాయకులు ఏ పార్టీలో ఉంటారో ఎవరికి తెలుసు.నంద్యాలలో మాత్రం జన సేన పార్టీలో మంచి నాయకుడు పార్టీలో చేరారని,వచ్చే ఎన్నికల్లో నిలబడితే తప్పక విజయం సాధిస్తారని అన్ని వర్గాల్లో చర్చించుకోవడం విశేషం.జన సేన పార్టీలో బలిజ,ఆర్యవైశ్య సామాజిక వర్గాలకు చెందిన ఎవరైనా నిలబడిన విజయం నల్లేరుమీద నడక ఖాయం అంటున్నారు.నంద్యాల లో ఆర్యవైశ్యు లను,ఆళ్లగడ్డలో బలిజ సామాజిక వర్గాలను జన సేన తమ ఖాతాలో వేసుకోవడం ఇది శాంపిల్ మాత్రమే అని చర్చించుకోవడం విశేషం.

---

## ఛాత్రాలయ బాలికలకు పుస్తకాలు, నిత్యావసర సరుకులు పంపిణీ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 18:**
శుక్రవారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ సభ్యుడు కశేట్టి చంద్రశేఖర్ కుమార్తె కశేట్టి తన్మయి జన్మదినోత్సవ సందర్భంగా కశేట్టి చారిటబుల్ ట్రస్ట్ తరపున మహానంది రోడ్డులో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో,ఇరవై వేల రూపాయల ఖరీదైన పుస్తకాలను, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన్మయి తనతోపాటు ఈ నెలలో పుట్టిన రోజు జరుపుకోబోతున్న బాలికలతో కలిసి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు,లయన్స్ ప్రాంతీయ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, సీనియర్ సభ్యులు డాక్టర్ గెలివి సహదేవుడు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ తన్మయి గత పది సంవత్సరాలుగా తన జన్మదినోత్సవం సందర్భంగా బాలికలకు అవసరమైన పుస్తకాలను,నిత్యావసర వస్తువులు ఇవ్వడం ప్రశంసనీయమన్నారు.పుట్టినరోజు సందర్భంగా యువత వేడుకల కోసం అధిక ధనం వ్యయం చేయడం కన్నా ఆ రోజున అవసరమున్న చోట సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. కశేట్టి చంద్రశేఖర్,తన్మయి మాట్లాడుతూ పుట్టినరోజు నాడు సేవా కార్యక్రమాలు చేయడం మనసుకు ఎంతో తృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు.ఈ సందర్భంగా గిరిజన బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, లయన్స్ క్లబ్ ల ప్రాంతీయ చైర్మన్ పీ.వీ. సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్,ఉపాధ్యక్షులు కూర ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు కసెట్టి చంద్రశేఖర్, శ్రీకాంత్, చంద్రమోహన్,సిరిగిరి రమేష్, రామయ్య,ఛాత్రాలయ నిర్వహకులు మోక్షేశ్వరుడు, బాలికలు పాల్గొన్నారు.




చాత్రాలయ బాలికలతో లయన్స్ క్లబ్ సభ్యులు.

## కడప ఉక్కు కోసం డిల్లీలో ధర్నా.

**కడప ఉక్కు కోసం జాతీయ స్థాయి ఉద్యమం చేపడతాం.**

**ఉక్కు పరిశ్రమ శుకుస్థాపనల పరిశ్రమగా గానే చేస్తారా.!**

**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్నివీరణాల శివకుమార్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 18:** కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో నిర్మించాలని కోరుతూ కడప ఉక్కు పట్ల కేంద్రం తీరును నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీ లో జంతరంతర్ వద్ద నిరసన తెలపడం జరిగిందని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభజన హామీలో స్పష్టంగా చట్టబద్ధంగా రాసుకున్న కడప ఉక్కును కేంద్రం పూర్తిగా విస్మరించిందని అన్నారు. మోడి ప్రభుత్వం గడిచిన ఇన్ని దఫాలుగా అధికారంలోకి వచ్చినా కడప ఉక్కు కు నిధులు కేటాయించలేదు అంటే మన పట్ల ఏ స్థాయిలో వివక్షత ఉందో అర్థం అవుతున్నది అన్నారు.కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు.వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతంలో వలసలు,కరువు నివారణ జరగాలన్న భారీ ఉపాధి పరిశ్రమ అవసరం అని అది కడప ఉక్కు పరిశ్రమనే అన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా కడప ఉక్కు పై నిర్లక్ష్యం వహిస్తున్నది అన్నారు.కేవలం ఎన్నిక మానిఫెస్టో లాగా కడప ఉక్కు ను చూస్తున్నారే కానీ ఏర్పాటు పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు.ముఖ్యమంత్రులు,ప్రభుత్వాలు మారుతూ శంకుస్థాపనలు చేస్తున్నారే కానీ ఉక్కు పనులు ఒక్కరు మొదలెట్టలేదు అన్నారు.ఈ ప్రాంత యువత పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కడప ఉక్కు కు కేంద్రంతో కొట్లాడి నిధులు రాబట్టాలని డిమాండ్ చేశారు.రాబోవు రోజులలో కడప ఉక్కు కోసం జాతీయ స్థాయి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్,జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్,నాయకులు సురేంద్ర,పిచ్చయ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్ల వ్యవహారం

### రూల్ ఆఫ్ రిజర్వేషన్లపై మంత్రుల కమిటీ సమావేశం

**అమరావతి,జూలై 18ఆంధ్ర ప్రగతి :** ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మంత్రుల కమిటీ సమావేశమైంది. శుక్రవారం నాడు వెలగపూడి సచివాలయంలో మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గుమ్మడి సంధ్యారాణి, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఉన్నతాధికారులు సమావేశమై చర్చించారు. ఈ సంధర్భంగా ఇతర రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు తీరు, పలు కేసుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులపైనా సమావేశంలో సుధీర్ఘంగా చర్చించారు. ఈ అంశంపై మరొకసారి సమావేశం కావాలని మంత్రుల కమిటీ-




నిర్ణయించింది. ఈ అంశంపై మరింత అధ్యయనం చేసి ఎవరికి ఇబ్బందులు లేకుండా నిర్ణయం తీసుకుంటామని మంత్రుల కమిటీ తెలిపింది.

## సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అదాలత్.

### విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 18:**
మహానంది మండలంలోని గ్రామాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి నంద్యాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో శనివారం ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. విశ్రాంత న్యాయమూర్తి వి .శ్రీనివాస ఆంజనేయ మూర్తి అధ్యక్షతన ఈ



కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మహానంది మండలంలోని గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# తప్పులను కప్పి పుచ్చుకునేందుకే విమర్శలు

## అబద్దాలే పునాదిగా పబ్బం గడుపుకునే యత్నం

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పార్థసారథి



విశాఖపట్నం**జులై 18ఆంధ్ర ప్రగతి :**గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం, పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని మంత్రి పార్థసారథి విమర్శించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. అబద్దాలే పునాదిగా చేసుకొని పబ్బం గడుపుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. కేవలం రాజకీయలబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆయన విమర్శించారు.తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్ష ఉండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత టీ–డీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసినా.. గత జగన్ సర్కారు ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు.జగన్.. ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు.. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి.. ఆ ప్రయోజనాలు రైతన్నలు పొందేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. రప్పా.. రప్పా నరికేస్తు.. పొడి చేస్తాం అంటు–న్నారు.. పోలీసులు సక్రమంగా పనిచేయకూడదని, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నారు, పోలీసులుపై కించపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు. జగన్.. మీడియాను టిష్యూ పేపర్తో పోల్చారంటే.. మీడియాపై ఆయనకి ఎలాంటి గౌరవం ఉందో చూడండని మంత్రి అన్నారు. జగన్ కి ఏ వ్యవస్థ మీద గౌరవం లేదు.. ఈ రాష్ట్రానికి నిధులు, పెట్టు–బడుదారులు ఎవరూ రాకూడదని ఇలా చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఈ విద్వేషాల్ని ప్రజలు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి చెప్పుకొచ్చారు.

--------------------

# స్థానిక సంస్థల బలోపేతానికి కృషి

## వాటి నిధులను వాటికే ఖర్చుచేస్తాం: ఆనం



నెల్లూరు,**జులై 18ఆంధ్ర ప్రగతి ::** కేంద్రం నుంచి రావల్సిన నిధులు వస్తున్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల నిధులను వారికే కేటాయిస్తామని.. గత ప్రభుత్వం లాగా ఆ నిధులను కూటమి ప్రభుత్వం వాడుకోదని స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... సర్పంచ్‌లు జెడ్పీటీసీ, ఎంపీటీసీలు వారి ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. గతంలో సచివాలయాలు ప్రారంభించి పూర్తి చేయకుండా వదిలి వేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి చర్యలు చేపట్టిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను ఇంటింటికీ వెళ్లి అధికారులు పంపిణీ చేశారని.. వాలెంటరీ వ్యవస్థ లేకుండానే అమలు చేశారని చెప్పుకొచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన జలజీవన్ మిషన్‌లో 28 వేల కోట్లు– రూపాయలు ఇస్తామంటే, 2 వేల కోట్లు– కూడా గత ప్రభుత్వం వినియోగించు కోలేదని విమర్శించారు. తల్లికి వందనం కార్యక్రమంలో నిధులను తల్లి అకౌంట్‌లో జమ చేశారని తెలిపారు. మంత్రి లోకేష్ చిత్తశుద్ధిగా అమలు చేసిన తీరును అందరూ అభినందిస్తూ జెడ్పీ మీటింగ్‌లో అందరం తీర్మానం చేశామన్నారు. నాడు నేడులో భాగంగా జిల్లాలో అసంపూర్తిగా నిలిచిన పాఠశాల భవనాలను పూర్తి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# చంద్రబాబు చేస్తున్న ద్రోహం గురించి ప్రజలు ఆలోచించాలి: గడికోట శ్రీకాంత్ రెడ్డి

**జులై 18ఆంధ్ర ప్రగతి :**



16 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. చంద్రబాబు ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా ప్రారంభించలేదని, పూర్తి చేయలేదని విమర్శించారు. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. వ్యవసాయ రంగానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఐదేళ్లలో హంద్రీనీవా పూర్తి చేయాలని వైఎస్సార్ భావించారని చెప్పారు. ప్రాజెక్టులను నాశనం చేసిన చంద్రబాబు... మళ్లీ జగన్ ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. కర్నూలు నుంచి హైకోర్టును, లా యూనివర్సిటీని తరలించారని విమర్శించారు. చంద్రబాబు చేస్తున్న ద్రోహం గురించి ప్రజలు ఆలోచించాలని చెప్పారు. 16 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఏం సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత..





(హైదరాబాద్):**జులై 18ఆంధ్ర ప్రగతి :**
టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ (53) కన్నుమూశారు.కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో ఆయన చికిత్స పొందుతున్నారు.ఈ క్రమంలో కిందటి ఆరోగ్యం విషమించి చందానగర్లోని ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ముషీరాబాద్ మార్కెట్లో చేపల వ్యాపారంతో ఆయన ఫిష్ వెంకట్గా గుర్తింపు పొందారు.గబ్బర్ సింగ్,రేసుగుర్రం,దిల్, ఆది,మిరపకాయ్ తదితర హిట్ సినిమాల్లో ఫిష్ వెంకట్ తన నటనతో ప్రేక్షకులను మెప్పించారు.

# ఉమ్మడి ఎపికన్నా.. కెసిఆర్ హయాంలోనే దోపిడీ

## సీఎం రేవంత్‌రెడ్డి



కొల్లాపూర్,**జులై 18ఆంధ్ర ప్రగతి :**తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాలమూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది. 98వ జీవోలో నిర్వాసితుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు.

పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులోని దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను నిర్మిస్తున్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకుని పార్లమెంట్‌కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్పిస్తామని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు– వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మీ పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్‌కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డికి సిగ్గుండాలి. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు– ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# మద్యం కుంభకోణంలో తుదిదశకు సిట్ విచారణ



అమరావతి,**జులై 18ఆంధ్ర ప్రగతి ::** వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో సిట్ విచారణ తుది దశకు చేరిందని సీఎం చంద్రబాబు అన్నారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని ఆధారాలతో గత పాలకులు అడ్డంగా దొరికారు. ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోచుకున్నారు. దోపిడీ ఏ స్థాయిలో జరిగిందో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. కేసు విచారణ పారదర్శకంగా జరగాలనే ఇప్పటివరకు మాట్లాడలేదు. జగన్.. తాను చేసిన తప్పుల్ని కూడా మనమీదకు నెట్టేసే రకం. కేంద్రంలో తెదేపా కీలకపాత్ర పోషిస్తున్నందున ఎంపీల తీరు ఇంకా మెరుగుపడాలి. రాష్ట్ర అంశాలే ప్రధాన అజెండాగా ఎంపీలు ఇంకా బాగా మాట్లాడాలి. రాష్ట్ర ప్రగతిని దేశస్థాయిలో వివరించాల్సిన బాధ్యత ఎంపీలదేనని చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభంకానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. 9 ప్రధాన అంశాలు అజెండాగా పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. వివిధ కేంద్ర పథకాల ద్వారా రుణాల మంజూరులో జాప్యం, మహిళా ప్రజా ప్రతినిధులపై సోషల్ మీడియాలో వైకాపా అసభ్య ప్రచారం వంటి అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి పాలనలో అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులు తెచ్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయంపై ప్రస్తావించబోతున్నాం. ఎమర్జెన్సీ పాలనకు 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దానిపై చర్చిస్తాం. క్వాంటం వ్యాలీపై చర్చిస్తాం. భారత్ గౌరవ్ రైళ్లు, ఏరోస్పేస్ పాలసీపై పార్లమెంట్‌లో చర్చిస్తాం. పెండింగ్ ప్రాజెక్టుల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని కోరతామని అన్నారు.

# సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం

## చట్టాలకు మరింత పదును -వచ్చే అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు -డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు



అమరావతి**జులై 18ఆంధ్ర ప్రగతి :**
సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపే విధంగా ప్రస్తుతం ఉన్న చట్టానికి మరింత పదును పెట్టే విధంగా వచ్చే శాసన సభా సమావేశాల్లో చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు– ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– స్పీకర్ కె. రఘురామకృష్ణ రాజు తెలిపారు. పటిష్టమైన చట్ట రూపకల్పనకు హోం, ఐటి శాఖ కార్యదర్శులతో నేడు జరిగిన ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ– సమావేశంలో సమగ్రంగా చర్చించడం జరిగిదని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర శాసన సభ భవనంలోని తమ ఛాంబరులో కమిటీ– సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి విష్ణు కుమార్ రాజు మరియు చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్మోహన్ తో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుచున్న సైబర్ -క్రై–మ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలు ఆదేశాలు జారి చేయడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు ఈ అంశంపై ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ– కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు– తెలిపారు. బెట్టింగ్ యాప్స్, లోన్ యాప్స్ వల్ల రాష్ట్రంలోని ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని, వీటికి సంబంధించి కేవలం 4 శాతం కేసులు మాత్రమే రిజిస్టరు అయ్యాయని, మొత్తం రూ.960 కోట్లు– మేర మోసం జరిగిందని, ఇందులో రూ.300 కోట్ల వరకూ రికవరీ చేయడం జరిగిందని గత ఏడాది నివేదికలు వెల్లడిచేస్తున్నట్లు– ఆయన తెలిపారు. ఈ లెక్కన ఏడాది దాదాపు రూ.30 వేల కోట్ల వరకూ సైబర్ క్రైమ్ మోసాలు జరుగుచున్నట్లు– ఆయన తెలిపారు. మోస పూరిత యాప్స్ ను రూపొందించే వారిపై మరియు సిస్టమ్స్ లో వాటిని లోడ్ చేసేవారిపై కేసులు పెట్టే అవకాశం ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం లేదని, అయితే ఆ చట్టానికి సవరణ చేయడం ద్వారా గ్రాస్ రూట్ లెవిల్ లో క్రైమ్ సిండికేట్ మొత్తాన్ని నియంత్రించే విధంగా నూతన చట్టాన్ని తీసుకురానున్నామన్నారు. ఇందుకు సంబంధించి సమగ్రమైన నివేదికను తమ కమిటీ– త్వరలో శాసన సభ స్పీకర్ కు నివేదిదించనున్నట్లు– ఆయన తెలిపారు. డిజిటల్ అరెస్టు చేసినట్లు– మోసపూరితమైన కాల్స్, సందేశాలు రావడం వల్ల ఎంతో మంది అమాయకులు భయభ్రాంతులకు గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటు–న్న సంఘటనలు సమాజంలో చోటు చేసుకుంటున్నాయన్నారు. అసలు డిజిటల్ అరెస్టు అనే విధానమే లేదని, ఇటువంటి మోసపూరితమైన కాల్స్, సందేశాలకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఇటు– వంటి మోసాలకు సంబంధించిన సమాచారాన్ని 1930 కు వెంటనే ఫిర్యాదు చేసిన–ట్ల÷టెతే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 40 మంది ఆపరేటర్లు మూడు షిఫ్టుల్లో పనిచేసే విధంగా సి.ఐ.డి. శాఖ కాల్ సెంటర్ ను నిర్వహించడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్నామని, ఏడాది కాలంలో ఈ సైబర్ -క్రై–మ్స్ ను పూర్తి గా అరికట్టే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలనేది తమ కమిటీ– యొక్క ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. వాట్సాప్ గవర్నెన్సు కూడా ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్నదని, లక్ష్యానికి మించి దాదాపు 10 లక్షల ట్రాన్సాక్షన్స్ ఈ వాట్సాప్ గవర్నెన్సు ద్వారా జరిగాయని, ఈ ఎ÷–లాట్ ఫార్మ్ ద్వారా కూడా సైబర్ -క్రై–మ్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ– సభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా నాలుగు రకాలైన సైబర్ క్రైమ్స్ ద్వారా ప్రజలను మోసగించడం జరుగుచున్నదన్నారు. తక్కువ వడ్డీ ఋణాల యాప్స్, బెట్టింగ్ యాప్స్, కాల్ సెంటర్ల ద్వారా పోర్న్ వీడియోలు, లింకులు పంపించడం మరియు బ్యాంక్ ఓటిపిలను అడగం ద్వారా సైబర్ మోసాలు జరుగుచున్నాయన్నారు. ఇటు– వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రభుత్వం తన వంతు కృషి చేస్తున్నదని, అయితే ప్రజలు కూడా వీటి విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరస్తుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. అంతకు ముందుకు శాసన సభ కమిటీ హాల్లో చైర్మన్ మరియు ఆంధప్రదేశ్ శాసనసభ డిప్యూటీ– స్పీకర్ కె. రఘు రామకృష్ణ రాజు అధ్యక్షతన జరిగిన ఆంధప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ– సమావేశంలో శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, డిప్యూటీ– సెక్రటరీ కె.రాజకుమార్, కమిటీ– సభ్యులు శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, పి విష్ణు కుమార్ రాజు, గురజాల జగన్మోహన్, హోం శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 19 జులై 2025

# పంత్ మాంచెస్టర్ టెస్ట్ ఆడతాడా

**• ఫిట్‌నెస్ పై నెలకొన్న సందిగ్ధత**



లార్డ్స్ టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, భారత జట్టుకు మరో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, జట్టు స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ వేలికి గాయం. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్ట్ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రా వేసిన బౌన్సర్ పంత్ వేలికి తగిలింది, దీని కారణంగా అతను మొత్తం మ్యాచ్‌లో వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు అతని ఫిట్‌నెస్ గురించి సందిగ్ధత నెలకొంది. టీమ్ ఇండియా సహాయక కోచ్, రయాన్ టెన్ డోషెట్ గురువారం నాడు పంత్ ఫిట్‌నెస్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పంత్ నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తాడని, అయితే అతని వికెట్ కీపింగ్ పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదని ఆయన స్పష్టం చేశారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, "రిషబ్ లార్డ్స్ టెస్ట్‌లో వేలికి గాయంతో రెండు ఇన్నింగ్స్‌లలోనూ బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు అతని వేలి గాయం కాస్త తగ్గింది. మునుపటి కంటే మెరుగ్గా ఉంది. అతను మాంచెస్టర్‌లో అందుబాటులో ఉంటాడని మేము ఆశిస్తున్నాము. బ్యాట్స్‌మెన్‌గా అతని ఆడటం దాదాపు ఖాయం, కానీ కీపింగ్ గురించి తుది నిర్ణయం త్వరలో తీసుకుంటాం." అని అన్నారు. లార్డ్స్ టెస్ట్‌లో గాయపడిన రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు, దీనివల్ల భారతదేశం ప్లేయింగ్ 11లో సమతుల్యత దెబ్బతింది. జట్టు నిర్వహణ ఇప్పుడు అలాంటి పరిస్థితులను మళ్లీ కోరుకోవడం లేదు. అందుకే పంత్ వికెట్ కీపింగ్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోకూడదని భావిస్తున్నారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, "కీపింగ్ అతనే చేయాలని అనుకుంటున్నాం. మ్యాచ్ మధ్యలో జట్టు మళ్లీ కీపర్‌ను మార్చాలని మేము కోరుకోవడం లేదు. అందుకే మేము జాగ్రత్తగా ఉంటున్నాం." అని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాచారం ప్రకారం, రిషబ్ పంత్ తన గాయంతో ఎటువంటి ప్రాక్టీస్ చేయలేదు. వేలికి విశ్రాంతి ఇవ్వడం మంచిదని భావించాడు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పూర్తిగా ఫిట్‌గా ఉండటమే దీని లక్ష్యం. అతను ఫిట్‌గా ఉంటే, మాంచెస్టర్ టెస్ట్‌లో ఆడతాడు. రెండు పాత్రలను(కీపింగ్, బ్యాటింగ్) పోషించవచ్చు. ప్రస్తుతం భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2తో వెనుకబడి ఉంది. అటువంటి పరిస్థితిలో, పంత్ ఉండటం జట్టుకు నిర్ణయాత్మకంగా మారవచ్చు, అది బ్యాట్‌తో పరుగులు సాధించడం లేదా స్టంప్స్ వెనుక అద్భుతాలు చేయడం. మాంచెస్టర్ టెస్ట్ ప్లేయింగ్ 11లో పంత్ పేరు దాదాపు ఖాయమని భావిస్తున్నారు, కానీ అతను వికెట్ కీపింగ్ కూడా చేస్తాడా, లేదా జట్టు మరే ఇతర ప్రత్యామ్నాయంతో బరిలోకి దిగుతుందా తుది ఫిట్‌నెస్ పరీక్ష తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటారు. భారత జట్టు ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. సాయి సుదర్శన్ బంతిని అర్ష్‌దీప్ వైపు ఆడాడు, ఆపడానికి ప్రయత్నిస్తుండగా అతని ఎడమ చేతికి గాయమైంది. టీమ్ ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ అర్ష్‌దీప్ గాయాన్ని ధృవీకరించాడు. డ్యూచ్ మాట్లాడుతూ, 'బౌలింగ్ చేస్తున్నప్పుడు బంతి అతని(అర్ష్‌దీప్) చేతికి తగిలింది. బంతిని ఆపడానికి ప్రయత్నిస్తుండగా అర్ష్‌దీప్ చేయికి గాయపడింది' అని అన్నారు. అసిస్టెంట్ కోచ్ ఇంకా మాట్లాడుతూ, 'గాయం ఎంత పెద్దతో చూడాలి. వైద్య బృందం అతన్ని డాక్టర్ వద్దకు తీసుకెళ్లింది, అతనికి కుట్లు అవసరమా లేదా అని చూద్దాం. రాబోయే కొన్ని రోజులు మన తదుపరి ప్రణాళికకు ముఖ్యమైనవి కానున్నాయి'. అన్నారు.

# నితీశ్ కుమార్ రెడ్డికి కెప్టెన్‌గా ప్రమోషన్



ఇంగ్లాండ్ పర్యటనలో టీమ్‌ఇండియా స్టార్ ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఆకట్టుకుంటున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో బ్యాటింగ్‌లో నితీశ్ రెడ్డి నుంచి ఆశించిన స్థాయిలో ఇన్నింగ్స్ రాకపోయినా, బౌలింగ్‌లో మాత్రం అదరగొడుతున్నాడు. జట్టుకు అవసరమైనప్పుడు వికెట్ పడగొట్టి బ్రేక్ ఇస్తున్నాడు. ఈ క్రమంలో మాంచెస్టర్ టెస్టులోనూ నితీశ్ జట్టులో ఉండడం ఖాయంగా కనిపిస్తుంది.ఇదిలా ఉండగా, నితీశ్‌కు మరో అద్భుతమైన అవకాశం వచ్చింది. అతడు తాజాగా కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇక నితీశ్ కూడా కెప్టెన్‌గా జట్టును ముందుకు నడిపించనున్నాడు. మరి నితీశ్ కెప్టెన్‌గా ఎలా ఎంపికయ్యాడు. రీసెంట్‌గా అతడిని భీమవరం బుల్స్ జట్టు కొనుగోలు చేసింది. అంతేకాకుండా తననే జట్టుకు సారిథిగా నియమించింది. ఇకపై ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో భీమవరం కెప్టెన్‌గా నితీశ్ రెడ్డి మనకు కనిపించనున్నాడు. ఈ నేపథ్యంలోనే అతడు ఓ అరుదైన ఘనత సాధించాడు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్న రెండో అతిపిన్న వయస్కుడిగా నిలవనున్నాడు. ప్రస్తుతం నితీశ్ వయసు 22 సంవత్సరాలు. నితీశ్ కంటే ముందు షేక్ రషీద్ ఈ లీగ్‌లో అతి పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. అతడు 19 సంవత్సరాల వయసులో ఆంధ్ర లీగ్‌లో కెప్టెన్ అయ్యాడు.అయితే ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో మొత్తం 7 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో భీమవరం బుల్స్, అమరావతి రాయల్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, కాకినాడ కింగ్స్, తుంగభద్ర వారియర్స్, వైజాగ్ లయన్స్, విజయవాడ సన్‌షైనర్స్ ఉన్నాయి.ఈ టోర్నమెంట్ ఆగస్టు 8, 2025న ప్రారంభమవుతుంది. ఈ మొత్తం టోర్నమెంట్ దాదాపు 2 వారాల పాటు కొనసాగుతుంది. ఆగస్టు 24న జరగనున్న ఫైనల్‌తో 2025న ఎడిషన్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ముగుస్తుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లన్నీ విశాఖపట్నంలోని వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతాయి. ఇది 2022లో ప్రారంభమైంది. ఇప్పటివరకు మూడు విజయవంతమైన ఎడిషన్‌లను పూర్తి చేసింది.



# బుమ్రా ఆడినప్పుడే భారత్ ఎక్కువ మ్యాచ్‌ల్లో ఓడిపోయింది!

**ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్**

ఇంగ్లాండ్ పర్యటనలో మూడు మ్యాచ్‌ల తర్వాత ఆతిథ్య జట్టు 2-1తో లీడ్‌లో కొనసాగుతోంది. ఇక భారత్- ఇంగ్లాండ్ మధ్య జూలై 23న నాలగో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియం వేదిక కానుంది. ఇందులో నెగ్గి సిరీస్‌ను సమం చేయాలని భారత్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా జట్టు కూర్పుపై అందరి దృష్టి నెలకొంది.అయితే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్ లోడ్ కారణంగా ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లే ఆడుతాడని మేనేజ్‌మెంట్ ఇప్పటికే చెప్పింది. చెప్పినట్లే తొలి మ్యాచ్‌లో ఆడిన బుమ్రా, రెండో టెస్టులో బెంచ్‌కు పరిమితమయ్యాడు. ఇక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో మళ్లీ బరిలోకి దిగాడు. ఇక మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో బుమ్రా ఏదైనా ఒకే మ్యాచ్‌లో ఆడే ఛాన్స్ ఉంది. ప్రస్తుతం వెనుకంజలో ఉన్న టీమ్‌ఇండియా సిరీస్ నెగ్గాలంటే తదుపరి రెండు టెస్టుల్లోనూ విజయం సాధించాల్సిందే. ఈ లెక్కన బుమ్రా తదుపరి రెండింట్లో ఏ టెస్టులో ఆడాతాడని ఆసక్తి నెలకొంది.అయితే ఇలాంటి పరిస్థితుల్లో బుమ్రా విషయంలో టీమ్‌ఇండియా తమ ప్లాన్ మార్చుకోవాలని ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ డేవిడ్ లాయిడ్ అన్నాడు. ఈ సిరీస్‌లో బుమ్రా మూడు మ్యాచ్‌లే ఆడతాడని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశాడు. అయితే ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బుమ్రా ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ ఓడిందని, ఎడ్జ్ బాస్టన్‌లో విజ యం సాధించిన టెస్టులో అతడు ఆడలేదని పేర్కొన్నా డు. "బుమ్రా ఐదింట్లో మూడు టెస్టులే ఆడతాడని గంభీర్ చెప్పాడు. అంటే వాళ్లకు అతడి విషయంలో ఓ ఛాయిస్ ఉంది. బుమ్రా ఇప్పటికే రెండు మ్యాచ్‌లు ఆడాడు. ఇంకా ఈ సిరీస్‌లో రెండు టెస్టులు ఆడాల్సి ఉంది. గంభీర్ చెప్పినట్లు బుమ్రా నాలుగో మ్యాచ్‌లో ఆడి, ఒకవేళ ఇందులో టీమ్‌ఇండియా నెగ్గితే సిరీస్ 2-2తో సమం అవుతుంది. అప్పుడు బుమ్రాను ఐదో టెస్టులోనూ ఆడించాలనుకుంటారు""కానీ భారత్ ఓడిపోతే సిరీస్ 3-1గా మారుతుంది. అప్పుడు ఆఖరి మ్యాచ్‌లో బుమ్రా ఆడడు. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే బుమ్రా ఆడనప్పటి కంటే అతడు ఆడినప్పుడే టీమ్‌ఇండియా ఎక్కుగా ఓడిపోతుంది. అయినా అతడు ప్రపంచంలో అత్యుత్తమ బౌలర్. కానీ, అతడి బౌలింగ్ యాక్షన్ ఇబ్బందిగా ఉంటుంది" అని లాయిడ్ అన్నాడు.కాగా, ఈ సిరీస్‌లో బుమ్రా రెండు మ్యాచ్‌ల్లో 12 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండుసార్లు 5 వికెట్ల ప్రదర్శన చేశాడు. అయిచతే దరదృష్టవశాత్తు టీమ్‌ఇండియా ఈ టెస్టుల్లోనూ ఓటమి పాలైంది. దీంతో బుమ్రా తదుపరి రెండింట్లో ఏ మ్యాచ్‌లో ఆడతాడని ఆసక్తి నెలకొంది.ఇక 2018లో బుమ్రా టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఇప్పటిదాకా 47 టెస్టుల్లో టీమ్‌ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. అయితే అందులో భారత్ 20 మ్యాచ్‌ల్లోనే నెగ్గింది. 23 టెస్టుల్లో ఓడింది. ఇక బుమ్రా డెబ్యూ తర్వాత అతడు లేకుండా టీమ్‌ఇండియా 27 మ్యాచ్‌లు అడితే అందులో 19 నెగ్గింది.



# మాంచెస్టర్ టెస్ట్ నుంచి పంత్‌ను తప్పించండి

**• మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు**



భారత్ - ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా మాంచెస్టర్ వేదికగా జరగనున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌కు ముందు భారత వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ గాయంపై మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి కీలక వ్యాఖ్యలు చేశారు. పంత్ లార్డ్స్ టెస్ట్ సందర్భంగా వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు వేలికి గాయమైంది. ఈ గాయంతోనే అతను రెండు ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసినప్పటికీ, కీపింగ్ బాధ్యతలను ధ్రువ్ జురెల్ నిర్వర్తించాడు.ఈ నేపథ్యంలో, మాంచెస్టర్ టెస్ట్‌లో పంత్‌ను ప్రత్యేక బ్యాట్స్‌మెన్‌గా ఆడించాలా వద్దా అనే విషయంపై చర్చ జరుగుతోంది. ఈ విషయంపై రవిశాస్త్రి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "పంత్ కీపింగ్ చేయలేకపోతే, అతను ప్రత్యేక బ్యాట్స్‌మెన్‌గా ఆడకూడదు. ఎందుకంటే అతను ఫీల్డింగ్ చేయాల్సి వస్తుంది. ఒకవేళ అతను ఫీల్డింగ్ చేస్తే, అది గాయాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది" అని శాస్త్రి ఐసీసీ రివ్యూలో పేర్కొన్నారు. "కీపింగ్ గ్లవ్స్‌తో కొంత రక్షణ ఉంటుంది. కానీ గ్లవ్స్ లేకుండా, గాయమైన వేలికి బంతి తగిలితే అది మరింత హానికరం అవుతుంది.

# ఇషాన్ కిషన్‌కు సన్‌రైజర్స్ గుడ్ బై



ఐపీఎల్ 2025 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అప్‌కమింగ్ సీజన్‌పై ఫోకస్ పెట్టింది. టైటిలే లక్ష్యంగా జట్టును తయారు చేస్తోంది. ఇప్పటికే కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. జట్టు ప్రక్షాళనపై కూడా ఫోకస్ పెట్టింది. జట్టులో కొనసాగించే ఆటగాళ్లతో పాటు రిలీజ్ చేసే ఆటగాళ్ల జాబితాను రూపొందిస్తోంది. రిటెన్షన్ ప్రక్రియకు ముందే ట్రేడింగ్ విండో ద్వారా ఆటగాళ్లను మార్చుకునే వెసులు బాటు కూడా పరిశీలిస్తోంది. ట్రేడింగ్ విండో ద్వారా కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను జట్టులోకి తెచ్చుకోవాలని సన్‌రైజర్స్ భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో పలు కథనాలు వచ్చాయి. వెంకటేష్ అయ్యర్‌కు బదులు ఇషాన్ కిషన్‌ను ఇచ్చేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు వెంకటేశ్ అయ్యర్‌ను వదులుకునేందుకు కేకేఆర్ ట్రేడింగ్ విండో ఓపెన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్.. రూ. 23.75 కోట్ల భారీ దరకు కొనుగోలు చేసింది. కానీ అతను దారుణంగా విఫలమయ్యాడు. 20 పరుగుల సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ 354 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ ఉంది. అయితే చాలా మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ విఫలమయ్యాడు. అతని వైఫల్యం సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయవకాశాలను ప్రభావితం చేసింది. క్యాష్ డీల్ ద్వారా వెంకటేష్ అయ్యర్ తీసుకోవడానికి సన్‌రైజర్స్ ప్రయత్నం చేయవచ్చని కూడా ప్రచారం జరుగుతోంది. ట్రేడింగ్ ద్వారా సంజూ శాంసన్ తీసుకోవాలని సీఎస్‌కే ప్రయత్నిస్తున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. రిషభ్ పంత్ కోసం ఢిల్లీ ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ కథనాలపై సంబంధిత ఫ్రాంచైజీలు ఇప్పటి వరకు ఎలాంటి కామెంట్ చేయలేదు.ఆటగాళ్లను ఒక జట్టు నుంచి మరో జట్టుకు పరస్పర అంగీకారంతో మార్చుకోవడాన్ని ట్రేడింగ్ అంటారు. ఐపీఎల్‌లో ట్రేడింగ్ రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశ.. ఐపీఎల్ సీజన్ ముగిసిన ఏడు రోజుల తర్వాత ట్రేడింగ్ విండో ఓపెన్ అవుతుంది. తదుపరి సీజన్ కోసం వేలం నిర్వహించే వారం రోజుల ముందుకు వరకు ఇది కొనసాగుతోంది. ఈ సమయంలో ఫ్రాంచైజీలు.. ఆటగాళ్ల కోసం సంప్రదింపులు జరుపుకోవచ్చు. రెండో దశ.. ఐపీఎల్ వేలం ముగిసిన మరుసటి రోజు ఓపెన్ అవుతుంది. తదుపరి ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి 30 రోజుల ముందు వరకు కొనసాగుతోంది.ఆల్-క్యాష్ డీల్స్ : ఒక జట్టు కావాల్సిన ఆటగాడి కోసం అతని పాత జట్టుకు డబ్బు




# సాయిపల్లవిని సీతగా తీసుకుంది అందుకే!

భారతీయ సినీ పరిశ్రమలో క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే రావణుడి పాత్రలో యశ్ నటిస్తుంటే.. హనుమంతుడిగా సన్నీ డియోల్ కనిపించనున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఎప్పటికప్పుడు మేకర్స్ పంచుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా కీలక పాత్రలు పోషించిన రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవిని తీసుకోవడం వెనుక ఉన్న కారణాన్ని మేకర్స్ వెల్లడించారు. రాముడిగా రణ్‌బీర్‌ను తీసుకోవడానికి కారణం ఆయన గొప్పగా నటించే నైపుణ్యం, ప్రశాంతమైన వ్యక్తిత్వం అని తెలిపారు. అలాగే సీతా దేవిగా సాయిపల్లవిని తీసుకోవడానికి కారణం ఆమె గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండటం, అందం కోసం సర్జరీలు చేయించుకోకపోవడం అని మేకర్స్ పేర్కొన్నారు. కృత్రిమం కన్నా సహజ అందమే బాగుంటుందనే సందేశం ఇచ్చినట్లు ఉంటుందని టీమ్ రామాయణ తెలిపింది. ఇక, ఇప్పటికే విడుదలైన మూవీ గ్లింప్స్ రామాయణపై అంచనాలను భారీగా పెంచేసింది. ఈ చిత్రం రెండు భాగాలుగా రానున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మొదటి పార్ట్ 2026 దీపావళికి విడుదల కానుంది. అలాగే రెండో పార్ట్ 2027 దీపావళికి వస్తుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.




# అందుకే సినిమాలకు 13 ఏళ్లు దూరం: జెనీలియా

హీరోయిన్ జెనీలియాకు సినీ ఇండస్ట్రీలో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లో ఫుల్ పాపులారిటీ సొంతం చేసుకున్న బ్యూటీ.. తెలుగుతోపాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అనేక హిట్ చిత్రాల్లో సందడి చేశారు. బాలీవుడ్ లో కూడా సూపర్ హిట్ చిత్రాల్లో యాక్ట్ చేశారు అమ్మడు. కెరీర్ పీక్స్ లో ఉన్న టైమ్ లో బీటౌన్ హీరో రితేశ్ దేశ్ ముఖ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న జెనీలియా.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమయ్యారు. ఇప్పుడిప్పుడే 13 ఏళ్ల తర్వాత సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు. రీసెంట్ గా ఆమె బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ యాక్ట్ చేసిన సితారే జమీన్ పర్ సినిమాలో కనిపించి సందడి చేశారు. జూన్ 20వ తేదీన రిలీజ్ అయిన ఆ సినిమా మంచి రెస్పాన్స్ అందుకుంది. ఇప్పుడు లాంగ్ గ్యాప్ తర్వాత జూనియర్ మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించబోతున్నారు. వ్యాపారవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా డెబ్యూ మూవీతో సందడి చేయనున్న ఆ సినిమాలో జెనీలియా కీలక పాత్ర పోషించారు. నేడు ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రాగా.. తాను ఇన్నేళ్ల పాటు ఇండస్ట్రీకి ఎందుకు దూరంగా ఉన్నాననో తెలిపారు జెనీలియా. పిల్లలు, భర్తతో బిజీగా ఉండటం వల్ల మూవీస్ లో నటించలేదని చెప్పిన ఆమె.. మీ (సుమ) లాగా తనకు బ్యాలెన్స్ చేయడం రాదని నవ్వుతూ అన్నారు. తాను ఈ గ్యాప్ లో ప్రొడ్యూసర్ గా మారానని వెల్లడించారు. ఓ ఫుడ్ కంపెనీ కూడా స్టార్ట్ చేశానని, డిఫరెంట్ లైఫ్ అని తెలిపారు జెనీలియా. "జూనియర్ లో నాది ముఖ్యపాత్ర కాబట్టి ఆ సినిమాలో నటించాను. యాక్టర్ గా కష్టపడాలని ఉంటుంది. కానీ ఛాన్స్ రావాలి కదా. అప్పుడే ప్రూవ్ చేసుకుంటాం. ఇప్పుడు నాకు ఆఫర్ చేశారు. నేను అందుకే 100 శాతం కష్టపడ్డా. కష్టపడాలి కూడా" అని చెప్పారు. ఆ తర్వాత తన బొమ్మరిల్లు మూవీ కోసం మాట్లాడారు. ఆ సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్ లోని పిక్ ను హోస్ట్ చూపించగా.. తాను బొమ్మరిల్లు సీక్వెల్ కోసం రెడీ అని తెలిపారు. బొమ్మరిల్లు రీ రిలీజ్ కు ఇక్కడ లేనని అన్నారు. కానీ తెలుసని అన్నారు. అయితే జూనియర్ సినిమాలో తనది స్పెషల్ రోల్ అని చెప్పారు. అందులో నటించడం అదృష్టమని వెల్లడించారు.



# పక్కా ప్లాన్ తో చరణ్..

టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్.. రీసెంట్ గా గేమ్ ఛేంజర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. పొలిటికల్ యాక్షన్ జోనర్ లో కోలీవుడ్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఆ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు గ్రాండ్ గా నిర్మించారు. సంక్రాంతి కానుకగా థియేటర్స్ లో మూవీ విడుదలైంది. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమా డిజాస్టర్ గా మారింది. ఆర్ఆర్ఆర్ తర్వాత సోలోగా చరణ్ నటించిన మూవీ కావడంతో అంతా మంచి హోప్స్ పెట్టుకున్నారు. కానీ సీన్ రివర్స్ అయింది. రామ్ చరణ్ ఫ్యాన్స్ తీవ్రంగా ఫీలయ్యారు. తమ హీరో మూడు సంవత్సరాల టైమ్ వేస్ట్ అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ దాన్ని మర్చిపోయి ఇప్పుడు వరుస సినిమాలతో వచ్చి.. తమ ఫేవరెట్ హీరో మంచి హిట్స్ అందుకోవాలని అంతా ఆశిస్తున్నారు. అదే సమయంలో చరణ్ కూడా పక్కా ప్లాన్ తో మందుకెళ్తున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. శరవేగంగా సినిమాలు కంప్లీట్ చేసి.. థియేటర్స్ లో సందడి చేసేలా సిద్ధమవుతున్నారని సమాచారం. అయితే ఇప్పుడు చరణ్.. పెద్ది మూవీలో యాక్ట్ చేస్తున్నారు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పుడు జెట్ స్పీడ్ లో జరుగుతోంది. స్పోర్ట్స్ కమ్ రూరల్ డ్రామాగా రూపొందుతున్న పెద్ది మూవీకి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే మంచి రెస్పాన్స్ అందుకుంది. వచ్చే ఏడాది మార్చి 27వ తేదీన సినిమాను రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ కొద్ది నెలల క్రితం అనౌన్స్ చేశారు. అయితే ఆ మూవీ షూటింగ్ ను 2025 చివరికల్లా కంప్లీట్ చేయాలని చరణ్ గట్టిగా ఫిక్స్ అయ్యారని తెలుస్తోంది. రిలీజ్ డేట్ విషయంలో ఎలాంటి వాయిదా పడకుండా చూడాలని ఇప్పటికే మేకర్స్ కు చెప్పినట్లు సమాచారం. పెద్ది షూటింగ్ కంప్లీట్ చేసిన వెంటనే సుకుమార్ సినిమాను మొదలు పెట్టనున్నారు. సుకుమార్ ప్రస్తుతం స్క్రిప్ట్ సహా ఇతర ఫార్మాలిటీలపై పని చేస్తున్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో సుకుమార్- చరణ్ సినిమా చిత్రీకరణ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. అలా ఎటువంటి మార్పు లేకుండా ప్రణాళికలను మార్చుకోకుండా, తన షెడ్యూల్ కు కట్టుబడి ఉండాలని చరణ్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.



# ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విజయ్ దేవరకొండ

యూత్ లో మంచి క్రేజ్ ఉన్న యంగ్ హీరో విజయ్ దేవరకొండ ఆసుపత్రిపాలయ్యారు. ఆయన డెంగీ జ్వరంతో బాధపడుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. విజయ్ కు సంబంధించిన సమాచారం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో, ఆయన అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. విజయ్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. విజయ్ దేవరకొండ సినిమాల విషయానికి వస్తే... ఆయన తాజా చిత్రం 'కింగ్ డమ్' ఈ నెల 31న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో ఆయన సరసన భాగ్యశ్రీ బోర్సే నటించగా... సత్యదేవ్ కీలక పాత్రను పోషించారు. మరోవైపు, బాలీవుడ్ లో రణవీర్ సింగ్ నటిస్తున్న 'డాన్ 3' సినిమాలో విలన్ పాత్ర కోసం విజయ్ ను చిత్ర నిర్మాతలు సంప్రదించారు. అయితే, ఈ ఆఫర్ కు విజయ్ ఓకే చెప్పారా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

# 'విశ్వంభర' స్టోరీ లైన్ ఇదే: దర్శకుడు వశిష్ఠ

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, బింబిసారా ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. ఈ సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ హల్‌చల్ చేశాయి. అయితే, తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ ఏంటో చెప్పేశారు. వశిష్ఠ మాట్లాడుతూ... "మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటివరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచిన విధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం %ొ% ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళతాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?" అనేదే ఈ సినిమా స్టోరీ అని దర్శకుడు వివరించారు. ఇక, వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు స్టోరీ లైన్ కూడా చెప్పేశారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం మెగా ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రేమికులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయని సమాచారం. ఇందులో భాగంగానే ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్న తపనతో పనిచేస్తున్నట్లు వశిష్ఠ ఇప్పటికే వెల్లడించారు. వీఎఫ్ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని, చిరును ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని ఆయన అన్నారు. కాగా, ఈ మూవీలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్న విషయం తెలిసిందే



# అక్షయ్ కుమార్ ఉదారత.. 650 మంది స్టంట్‌మ్యాన్‌లకు ఇన్సూరెన్స్

ఈ నెల 13న దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న 'వేట్టువం' సినిమా సెట్‌లో స్టంట్‌మ్యాన్ ఎస్ఎం రాజు ప్రమాదవశాత్తూ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషాదకర ఘటన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న స్టంట్‌మ్యాన్‌లు, స్టంట్‌వుమెన్‌ల భద్రతా సమస్యలను బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇండియాలో ఉన్న సుమారు 650 మంది స్టంట్‌మ్యాన్‌లు, స్టంట్‌వుమెన్‌లకు ఇన్సూరెన్స్ చేయించారు. దీంతో అక్షయ్ మంచి మనసు పట్ల ప్రశంసలు కురుస్తున్నాయి.

సినిమా సెట్‌లో రాజు విషాద మరణంతో ఆందోళన చెందిన అక్షయ్ కుమార్ వందలాది మంది సిబ్బందికి ఇలా ఆరోగ్య, ప్రమాద కవరేజీని అందించారు. 'ఓఎంజీ 2', 'ధడక్ 2', 'జిగ్రా'చిత్రాలకు పనిచేసిన ఒక అనుభవజ్ఞుడైన స్టంట్ ప్రొఫెషనల్ అక్షయ్ ఉదారతకు కృతజ్ఞతలు తెలిపారు. హిందూస్తాన్ టైమ్స్‌తో ఆయన మాట్లాడుతూ, "అక్షయ్ సార్‌కు ధన్యవాదాలు. బాలీవుడ్‌లో దాదాపు 650 నుంచి 700 మంది స్టంట్‌మెన్, యాక్షన్ సిబ్బంది ఇప్పుడు బీమా పరిధిలోకి వచ్చారు. ఈ పాలసీలో రూ. 5 నుంచి రూ. 5.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స ఉంటుంది. గాయం సెట్‌లో జరిగినా లేదా వెలుపల జరిగినా" అని అన్నారు.

